

అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికు సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

తక్కువ జీతాలతో అపరిమిత సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పౌర సంక్షేమసంఘం కన్వీనర్ దూసర్లపూడి రామణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన మంగళవారం లేఖను రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, గ్రాట్యుటీ అప్ గ్రేడ్ ప్రమోషన్లు టిఎ, డిఎ బకాయిలను విడుదల చేయాలన్నారు. కరోనా బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం, పారిశుధ్య సేవలకు అవసరమైన పనిముట్ల సౌకర్యం, జనాభాకు తగిన సిబ్బంది నియామకం కల్పించే బడ్జెట్ ఏర్పాటు చేయాలని కోరారు. తక్షణ చర్యలు వహించకుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలకు ప్రభుత్వం దూరం అయ్యే అవకాశం ఉందన్నారు.

సమస్యలపై అంగన్‌వాడీల సమరం

- నినాదాలతో దద్దరిల్లిన ప్రాజెక్టు కార్యాలయాలు
- మూతబడిన అంగన్‌వాడీ సెంటర్లు
- డిమాండ్ల సాధించే వరకూ పోరు తప్పదని హెచ్చరిక

కాకినాడ ఇంద్రపాలెం లాకుల వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెకు దిగారు. **కాకినాడ** ఇంద్రపాలెం లాకుల వద్ద కాకినాడ అర్బన్, రూరల్, పెదపూడి, కరప మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో సమ్మె శిబిరానికి చేరుకున్నారు. ఈ సమ్మె శిబిరాన్ని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రబంది చంద్రావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సచివాలయాల నుంచి తహశీల్దార్ కార్యాలయాల నుంచి ఎంఎల్‌ఎలు, మంత్రులకు అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు దిగారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. తమ డిమాండ్లు సాధించేవరకూ తమ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ శిబిరంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమణి, మధ్యాహ్న భోజన వర్కర్ యూనియన్ నాయకులు ఎస్.ఈశ్వరి సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రాజెక్టు అధ్యక్షురాలు నీరజ కార్యదర్శి జ్యోతి, జిల్లా కోశా ధికారి రమణమ్మ, రాజేశ్వరి, భాను దవి, కాకినాడ రూరల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు వీరవేణి, కార్యదర్శి వీరమని, వరలక్ష్మి, రామా తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలో 283 సెంటర్లను మూసి వేసి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెలోకి దిగారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షులు దాడి బేబీ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. సమ్మె విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.నాగమణి, అమల, ఎస్తేరురాణి, పాతిమా, పద్మ, సూర్య కుమారి, కాకే దేవి, అన్నపూర్ణ, లక్ష్మి, సావిత్రి, దేవి, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కెఎస్.శ్రీని వాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.ఈశ్వ రరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్య దర్శి వళ్ల రాజబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణ, అత్తిలి బాబురావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కృష్ణవేణి, అనంతలక్ష్మి, వరలక్ష్మి, సత్య, అనురాధ, పద్మజ పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎవి.సాయిరామ్, జిల్లా కార్యదర్శి పివివి.సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **రౌతులపూడి** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి ప్రారంభమైన సమ్మెలో భాగంగా మండలానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు శంఖవరంలో జరిగే ధర్నాకు తరలివెళ్లారు. **పిఠాపురం** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మ, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి తులసి మాట్లాడారు. అంగన్‌వాడీల ధర్నాకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు విజయ శాంత, ప్రజావాణి, జి.బేబీరాణి, డి.బేబీ, కమల రాణి పాల్గొన్నారు.

జగ్గంపేటలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

పిఠాపురంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

తాళ్లరేవులో అంగన్‌వాడీలకు మద్దలతు పలికిన ప్రజా సంఘాల నాయకులు

నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు చిక్కాల, వనమాడి, వర్మ తదితరులు

రైతులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. నష్టం అంచనా పరిశీలనకు టిడిపి రాష్ట్ర కమిటీ నియమించిన కమిటీలోని సభ్యులు చిక్కాల రామచంద్రరావు, వనమాడి కొండబాబు, రమణ బాబు, బోళ్ల వెంకటరమణ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్మ నేతృత్వంలో బృందంగా రమణక్కపేట, ఇతర గ్రామాల్లో మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమని, ఇక్కడ గండ్లు పడిపోయి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా లేదని, ఎక్కడా కూడా గోనె సంచులను సైతం రైతులకు ఇవ్వడం లేదన్నారు. తేమ శాతం ఎక్కువ ఉందని మిల్లర్స్ ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నారు. పంట పొలాలు మునిగి పోయాయని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో చేబ్రోలు, తాటిపర్తి, చెందుర్తి, జగ్గంపేట వన్నెపూడి, కొడవలి, దొంతమూరు ఇతర గ్రామాల్లో పత్తి, మిరప చేలు, దొండ, కంద పాదులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. మెరక పంటకు ఎకరానికి రూ.50 వేలు, వరికి రూ.30 వేలు చొప్పున పంట నష్టపరిహారం తక్షణమే ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు శ్రేయస్సు కోసం ఏలేరు ఫేస్ 2 ఆధునీకరణ కోసం సుమారుగా రూ.168 కోట్లను తమ ప్రభుత్వం కేటాయించిందని, శంకుస్థాపన చేసి టెండర్ అయ్యి పనులు మొదలు పెట్టిన దానిని జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కృష్ణా రెడ్డి, నకుమళ్ళ గంగాధర్, ఎలుబండి రాజారావు, అడ్డగార్ల శివ, ఎంపిటిసి నాగేంద్ర, పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కూత సూరిబాబు, అడ్డగార్ల శివ, మాజీ ఎంపిటిసి చిట్టిబాబు పాల్గొన్నారు.

18 వరకూ పంట నష్టంపై సర్వే

ప్రజాశక్తి - కరప

మండలంలోని తుపాను కారణంగా నష్టపోయిన పంట పొలాలను ఈ నెల 18 వరకూ సర్వే నిర్వహిస్తామని ఎడిఎ బాబురావు తెలిపారు. వేములవాడ గ్రామంలో ఆయన మంగళవారం పర్యటించారు. నేలకొరిగిన, మునిగిన వరి పంట నష్టం లెక్కింపును చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన జాబితాను ఈ నెల 18 వరకూ ఆర్‌బికె వద్ద సామాజిక తనిఖీ కోసం ప్రదర్శిస్తామని చెప్పారు. ఆ జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 22వ తేదీలోపు విఎఎకి తెలియ చేయాలని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో సర్పంచ్ కమిడి మంగదేవీ భీమశంకర్, బిఎఎ అజయ్ కుమార్, విఆర్‌ఒ బండె తాతాజీ , మీసాల సూరిబాబు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలిస్తున్న బాబూరావు

పాదయాత్ర చేస్తున్న దవులూరి

విజయం కోసం పాదయాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయాన్ని కాంకిస్తూ మండలం తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు చేపట్టిన పాదయాత్రలో భాగంగా మంగళ వారం 7వ దఫా పాదయాత్ర నిర్వహించారు. ఆలయ కార్యనిర్వా హణాధికారి పులి నారాయణమూర్తి, ఆలయ ఛైర్మన్ కర్రి జగదీశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు కుంచే బుచ్చిరాజుల ఆధ్వర్యంలో ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. 15 కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో జడ్‌పిటిసి గవర సాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, అయ్యరక కార్పొరేషన్ ఛైర్మన్ ఆవాల రాజేశ్వరి, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు ఆవాల లక్ష్మీనారాయణ, కంటే వీరరాఘవరావు పాల్గొన్నారు.

శెట్టిబలిజ వన సమారాధన

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి పేటలోని శెట్టిబలిజ సంక్షేమ సంఘం 10వ కార్తీక వన సమా రాధన మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు కుడుపూడి శివన్నా రాయణ, పితాని బాలకృష్ణ, అత్తిలి బాబురావు, కొప్పిశెట్టి వెంకట్, కాలా వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

డంపింగ్ యార్డులుగా గ్రామ చెరువులు

- దుర్వాసనతో ఉప్పాడ గ్రామం - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

డంపింగ్ యార్డులుగా గ్రామాల్లో ఉన్న చెరువులను తయారు చేస్తున్నారు గ్రామాల్లో తొలగించిన పారిశుధ్యాన్ని చెరువుల్లో వేయడంతో చెరువులు మూసుకుపోతున్నాయి దీంతో చెరువు పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న వారికి దుర్వాసన వెదజల్లడంతో నానా ఇబ్బందులకూ గురవుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో చెరువులు మూసుకుపోతున్నాయి. గ్రామాల్లో ఉన్న చెరువులను అభివృద్ధి చేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నా కోర్టు నిబంధనలను గాలికి వదిలేయడంతో కొత్తపల్లి, ఉప్పాడ తదితర గ్రామాల్లో ఉన్న చెరువులు డంపింగ్ యార్డులుగా మారిపోతున్నాయి. ఉప్పాడ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న చెరువును డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు. ఉప్పాడ చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించి చెత్త అంతా తెచ్చి ఆ చెరువులో వేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులను అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకునేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకన్నాయి. కానీ కొన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు, అధికారులు నిర్లక్ష్యం వల్ల చెరువుల అభివృద్ధి అనేది పక్కకుపోయి ఉన్న చెరువులను చెత్తతో నింపేస్తున్నారు. గతంలో చెరువుల వద్దకు వచ్చి పాడి పశువులు సేద తీరేవి. కానీ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో చెరువులు డంపింగ్ యార్డ్‌లుగా మారిపోతుండటంతో పశువులను ఎక్కడకు తీసుకెళ్లాలో తెలియడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు. కోర్టు నిబంధనలు గాలికి వదిలేయకుండా గ్రామాల్లో ఉన్న చెరువులను అభివద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెరువును చెత్తా చెదారాలతో నింపేస్తున్న వైనం

లక్షా 7 వేల ఓటరు దరఖాస్తుల స్వీకరణ

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కాకినాడ సిటి ఇఆర్‌ఒ

ప్రజాశక్తి - కాకినాడ

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 భాగంగా ఇప్పటివరకు ఫారం 6, 7, 8 ద్వారా 1,07,063 దరఖాస్తులు వచ్చాయని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్‌ఒ, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు తెలిపారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రగతిని ఇఆర్‌ఒ వివరించారు. వచ్చిన దరఖాస్తుల్లో దాదాపు 83,276 పరిష్కరించామని, 9790 దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించామని చెప్పారు. వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఓటరు ప్రత్యేక శిబిరంలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లక్షకు పైగా దరఖాస్తుల స్వీకరణతోపాటు పరిష్కారంలో కాకినాడ సిటీ నియోజకవర్గం మెరుగైన స్థానంలో ఉందన్నారు. కొత్త ఓటర్ల నమోదు, నాన్ ట్రేస్డ్ ఓటర్లకు సంబంధించి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించిన నోటీసుల వివరాలు, మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారాన్ని వివరించారు. ఈ సమావేశంలో రావూరి వెంకటేశ్వరరావు(వైసిపి), తుమ్మల రమేష్, గదుల సాయిబాబా (టిడిపి), అప్పారావు (బిఎస్‌పి), రాంబాబు(ఆమ్ ఆద్మీ), ఎఇఆర్‌ఒలు సీతాపతి రావు, మురళీకృష్ణ, హరిదాసు, నాగశాస్త్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సునీత

తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకునే దిశగా పార దర్శకంగా పంట నష్టం అంచనా వేయాలని ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంట నష్టం అంచనాపై మండల, గ్రామస్థాయి అధికారులతో ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నష్టపోయిన పంట ఈక్రాప్ బుకింగ్ చేయకపోతే వాటిని ప్రత్యేకంగా నమోదు చేయాలని తెలిపారు. ఒక రైతుకి రెండు హెక్టార్లకు మించకుండా పంట నష్టం నమోదు చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మండల, గ్రామస్థాయి బందాలను విభజించారు. పంట నష్టం అంచనా వేసే అధికారులు 33 శాతం పైగా నష్టం జరిగితే తప్పక పరిహారం కోసం నమోదు చేయాలని ఎఒ ప్రశాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.అనుపమ, తహశీల్దార్ ఎస్.పోతురాజు, ఆయా పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా మహా కుంభాభిషేకం

కలశములతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న మహిళలు

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి గ్రామంలోని విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద ఘనంగా మహా కుంభాభిషేకాన్ని నిర్వంచారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ, ర్యాలి సుబ్రహ్మణ్య కుమార్, ఘంటసాల సోమేశ్వర శర్మ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గోపూజ, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సప్త నదీ జలాలతో కూడిన 651 కలశములతో నింపి ముత్తైదువులు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడపా సత్తిబాబు, సోమేష్, రామిశెట్టి వీరబాబు, దడాల బాబ్జి, మాదేపల్లి మహేష్, గౌతు వాసు తదితరులు పాల్గొన్నారు.

36 గంటల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కరప, యు.కొత్తపల్లి

కరపలో డాక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

ఆశా కార్య కర్తల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే 36 గంటల నిరసన కార్య క్రమానికి ఆశా కార్యకర్తలు తరలిరావాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. 36 గంటల నిరసన కార్యక్రమానికి సన్నాహకంగా మంగళవారం మండలంలోని ఆశా కార్యకర్తలు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆర్.వెంకటలక్ష్మి, కె.సత్య మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించామని, అయినా ప్రభుత్వం తమపై ఏమాత్రం సానుభూతి లేకుండా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్య, కె.సూరి కుమారి, పి.మంగాలక్ష్మి, కె.దేవి, అనంతలక్ష్మి, వరలక్ష్మి, కనకదుర్గ, పార్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. మంగళవారం యు.కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్. సుష్మాకు ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షు రాలు ఎం.ఆశాజ్యోతి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, రాజకీయ ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం, ప్రభుత్వ సెలవులు వంటివి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగేకమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని, ఏ కారణం చేతనైనా మరణిస్తే రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ అందించాలని, రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచి రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్‌గా ఇవ్వాలని, ఇస్తున్న వేతనంలో సగం రిటైర్మెంట్ తర్వాత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల పరిష్కారం కోసం 36 గంటల ధర్నాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించారు.

కార్టూ'నిజం'



గుల్లమెట్టపై అక్రమ కట్టడాలను నివారించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

గుల్లమెట్టపై విలేకరులతో మాట్లాడుతున్న వెంకటరమణ

మండలంలోని సూరంపాలెం గ్రామం రామేశంపేటలోని గుల్ల మెట్టపై ఉన్న అసైన్డ్ భూమిలో వెలుస్తున్న అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తుడు ముమ్మిడివరపు వెంకటరమణ డిమాండ్ చేశారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది జూన్ నెలలో గుల్లమెట్టపై ఉన్న 221-1 సర్వే నెంబర్లోని అసైన్డ్ ల్యాండ్ 9.32 ఎకరాలో తవ్వకాలు చేసి అక్రమంగా లే అవుట్లు వేసి ప్రయివేటు వ్యక్తులు దోచుకుతింటున్నారని, వాస్తవంగా ఉన్న సర్వే నెంబర్ స్థానంలో మరో సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసి అమ్మకాలు చేసి కొనుగోలు దారులను మోసం చేస్తు న్నారని అన్నారు. గుల్లమెట్టపై జరుగుతున్న అక్రమ కట్టడాలకు సంబంధించి స్పందనలో ఫిర్యాదు చేశామని, అయినా రెవెన్యూ అధికారుల్లో ఏమాత్రం చలనం ఉండటం లేదన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చామని, ఆర్‌డిఒను విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినా నేటికీ ఆ విచారణలో ఎటువంటి పురోగతి లేదన్నారు. కేవలం కొందరు ప్రజాప్రతినిధుల ఒత్తిడితోనే విచారణ ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో హైకోర్టును ఆశ్రయించామని, దీనిపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినా స్థానిక తహశీల్దార్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆక్రమణలకు గురౌతున్న అసైన్డ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని జగనన్న లే అవుట్లగా మార్చి పేదలకు స్థలాలుగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచ్, స్థానికులు కలిసి అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం బాధాకరమని అన్నారు. దీనిపై స్థానిక తహశీల్దార్ కెవివి.సత్యనారాయణను వివరణ కోరగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే దీనిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఆర్‌డిఒతో చర్చలు సఫలం

రైతు కూలీలతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలం లోని గుర్రప్పలెం గ్రామంలో 20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న సీలింగ్ భూములను బినామీ పేర్లతో ఎంఎల్‌ఎ అనుచరులకు కట్టబెట్టే కుట్రలను నిరసిస్తూ గత 16 రోజులుగా రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో 'పేదలకు భూములు దక్కేనా..?' అనే శీర్షికపై స్పందించిన పెద్దాపురం ఆర్‌డిఒ జె. సీతారామారావు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రైతు కూలి సంఘం నాయకులతో చర్చలు జరిపారు. 20 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతుకూలీలు దీక్షను విరమింప చేశారు. రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గత 16 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారన్నారు. 20 రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో అరటికాయల వ్యాపారి మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అరటికాయల వ్యాపారి మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...సామర్లకోట నుంచి పిఠాపురం వైపు వస్తున్న ఆటోను వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ప్రమాదానికి గురైన ఆటో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఆ మోటార్ బైక్ సైకిల్‌పై వెళ్తున్న అరటి పండ్ల వ్యాపారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొత్త కందరాడ గ్రామానికి చెందిన వి.అర్జున్ రావు, విరవ గ్రామానికి చెందిన ఎస్ అంజయ్య, పి వేమవరం గ్రామం చెందిన వై పశుపులరావు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వి.అర్జున్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిత్రుడే హంతకుడు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీలో ఎన్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు అనే వ్యక్తి మృతి కేసును పిఠాపురం పోలీసులు చేదించారు. సెల్‌ఫోన్ కాల్ డేటా ఆధారంగా అతని మిత్రుడే హంతకుడని తెలిపారు. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల ఒకటో తేదీన ఎన్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు స్థానిక జగ్గయ్య చెరువు మెయిన్ రోడ్ వద్ద గల సాయిబాబా గుడి వద్ద తన నివాసంలో నుదిటి మీద, తల వెనుక బలమైన ఆయుధంతో కొట్టిన గాయాలతో మృతి చెందాడు. మృతుడు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి యొక్క సెల్ ఫోన్, మోటార్ సైకిలు కనిపించకపోవడంతో ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. చనిపోయిన వ్యక్తి కాల్ డిటైల్స్ ద్వారా మంగళవారం ముద్దాయి సాయిని భీమ్‌నగర్ జంక్షన్ వద్ద పిఠాపురం సిఐ జి.శ్రీనివాసు అరెస్టు చేశారు. ముద్దాయి వి.సాయి మృతి చెందిన రాంబాబు ఇద్దరు కలిసి సుమారు 3 సంవత్సరాల క్రితం జగ్గయ్య చెరువు వద్ద పెట్టిన షాప్‌ను మూసివేశారు. అయితే ఆ షాప్‌లో వస్తువులను హత్యకు గురియైన రాంబాబు తీసుకుపోయాడు. అలాగే భర్త చనిపోయి సాయి దగ్గర ఉంటున్న తన చెల్లి పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడనే కసితో రాంబా బును సుత్తితో కొట్టి, చాకుతో పీక కోసి హత్య చేసిన అనంతరం సెల్‌ఫోన్‌తోపాటు, మోటార్ సైకిల్‌ను ఎత్తికుపోయినట్లు గుర్తించి సాయిని అరెస్టు చేశారు.

పండ్లు పంపిణీ చేస్తున్న రాజు దంపతులు

అనాథల మధ్య వివాహ దినోత్సవం

ప్రజాశక్తి - కోటనందూరు

మండల వ్యవసాయ సలహాదారు కమిటీ ఛైర్మన్ సుర్ల రాజు తన వివాహ దినోత్సవ వేడుకలను అనాథల మధ్య మంగళవారం నిరాడంభరంగా జరుపుకున్నారు. తుని వృద్ధాశ్రమంలో అనాథలుగా ఉన్నవారికి భోజన సౌకర్యాన్ని , పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారాన్ని అందించడం జరుగుతుందని, రైతులు ఆధార పడవలసిన అవసరం లేదన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్రంలో అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలం ఎర్రంపాలెం గ్రామంలో వై ఎపి నీడ్ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సిఎంను చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగల దొరబాబు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, వైస్ ఎంపిపి కుంచే రాజా, స్థానిక నాయకులు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు కాకినాడలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గోపాలకృష్ణ, జగదీష్, వరప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు అంతా వారిపై ఆధారపడి ఉన్నందున వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ అన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన బాలల పర్యవేక్షణ లేకపోతే వారు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందన్నారు.

భ్రూణ హత్యల నివారణపై ప్రత్యేక దృష్టి

అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కాకినాడ

ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పిసి, పిఎన్‌డిటి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 107 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి గత నవంబర్ నెల వరకు 46 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 146 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తంగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. 2024 జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవ్ గర్ల్ చైల్డ్ నినాదంతో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, పెయింటింగ్, పోస్టర్ ప్రదర్శన వంటి అంశాలపై పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతోపాటు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఐఒ డాక్టర్ కె.రత్నకుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.సుజాత, జిజిహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.ప్రసన్న, పీడియాట్రిషన్ డాక్టర్ ఎం.కీర్తి ప్రియా, ఇతర సిబ్బంది కృష్ణారావు, ఎల్.శృతి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ఆరోగ్య శిబిరాన్ని ఆవిష్కరిస్తున్న పద్మనాభం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్యాన్సర్, సాధారణ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. స్థానిక పూర్ణ కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు జరిగే ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ మాజీ ఛైర్మన్, సీనియర్ వైద్యులు డాక్టర్ చండలాడ అనంత పద్మనాభం మంగళవారం ప్రారంభించారు. ట్రస్టు అధినేత గుణ్ణం చంద్ర మౌళి అధ్యక్షత వహించారు. హైదరాబాదుకు చెందిన "గ్రేస్ ఫౌండేషన్" సహకారంతో మహిళలు, పురుషులకు వేర్వేరుగా వైద్య పరీక్షలను చేపట్టారు. అన్నిరకాల క్యాన్సర్ బలహీనతలను పరీక్షలు, స్కానింగ్‌ల ద్వారా గుర్తించి వారికి ఎలాంటి చికిత్సలు అవసరమో రోగులకు అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, ఉభయ తెలుగు రాష్ట్రాల మున్సిపల్ కౌన్సిలర్ ఛాంబర్ మాజీ ఛైర్మన్ డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర, మాజీ ఎంపి చిట్టూరి రవీంద్ర, సాన సతీష్, పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు నెక్కంటి సాయి, ఊభా జాన్ మోసెస్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్‌లు గోలి వెంకట అప్పారావు చౌదరి, పాల్గొన్నారు.

రాష్ట్రానికి మళ్లీ జగనన్నే కావాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ అరుణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి జగన్మోహన్ రెడ్డిని సిఎంగా చేసుకోవాలని సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీ దేవి అన్నారు. సచివాలయం - 1 పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా స్థానిక పంచాయతీకి రూ.29 కోట్ల వరకూ లబ్ధి చేకూరిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత గంగాధర్, నాయకులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కాదా గోవింద్ కుమార్, ధూళిపూడి నాగేంద్రప్రసాద్ మాట్లాడారు. సంతపేట సెంటర్ వద్ద వైసిపి జెండాను గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకన్న ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి బాబు, చిట్టూరి చలపతి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, రచ్చ ముత్యాలరావు, ఉపసర్పంచ్ విత్తనాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

క్రీడాకారులతో వెంకట కృష్ణ మోహన్

యానాం క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీలకు యానాం క్రీడాకారులు ఎంపికైనట్లు రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం వ్యాయామ ఉపాధ్యాయులు ఇందుకూరి వెంకట కృష్ణ మోహన్ మంగళవారం తెలిపారు. టీం మేనేజర్‌గా కృష్ణమోహన్ వ్యవహరించనున్నారు. బ్యాట్మింటన్ అండర్ 19 బాయ్స్, గర్ల్స్ విభాగంలో భయ్యాల కిరణ్, మణికంఠ, మహీధ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిటి ప్రభాకరరావు అభినందించారు.

14న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ వర్క్స్ లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 14న సాయంత్రం పూట కనకాల పేట, ఫిషర్మెన్ పేట, ఆదిఆంధ్ర పేట, గణపతి నగర్, యూకెని నగర్, భీమ్ నగర్, పెద్దిరెడ్డి గార్డెన్, కోన గార్డెన్, బైపాస్ రోడ్డు ఏరియాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కాళ్ల నాగరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని కోరారు. నీటిని వృధా చేయరాదని సూచించారు.

ఘనంగా నాయీ బ్రాహ్మణ వన సమారాధన

ప్రజాశక్తి - పెద్దాపురం

నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బంగళావనంలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.అమ్మన్న, సెక్రటరీ టి.శ్రీను, ఆర్.పుల్లయ్య, పసుపులేటి నాగబాబు, బైలపూడి సూరిబాబు, బైలపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో సత్కరించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

తన జన్మదినం సందర్భంగా ప్రతీ ఏడాది ఒక మొక్కను నాటడం నా అదృష్టంగా భావిస్తు న్నానని ఆదిత్య గ్రూప్ అఫ్ కంస్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడ పాటి భాస్కర చంద్రారెడ్డి అన్నారు. మండలం సూరం పాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఆయన జన్మదినం సందర్భంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తన పుట్టిన రోజున స్నేహితుల సమక్షంలో మొక్కలు నాటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం అదృ ష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా బాల్ బాడ్మింటన్ సంఘం సభ్యులుగా, పెద్దాపురం బాట్మింటన్ సంఘం కార్యదర్శిగా క్రీడా రంగ అభివృద్ధిలో తనదైన రీతిలో భాస్కర చంద్రారెడ్డి సేవలందిస్తున్నారని కొనియా డారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ డి.సంజయ్, డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్ కుమార్, ఎఒ రేలంగి సోమరాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా లక్ష దీపాలంకరణ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక భీమేశ్వర ఆలయం భక్తులు వెలిగించిన నూనె దీపాలతో మంగళవారం రాత్రి దేదీప్య మానంగా వెలిగిపోయింది. వేలాది మంది ప్రజలు భక్తి భావంతో తరలి వచ్చి కార్తీక దీపాలతో ఆలయ ప్రాంగణాలు అలంకరించారు. ఈ కార్యక్ర మాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు ప్రారంభించారు. కార్తీక మాసం చివరి ఘట్టంలో భాగంగా దేవాదాయ శాఖ, భీమేశ్వర ఆల య దీపారాధన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగ ళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గర్భాలయం, ఆలయ ప్రాంగణాలు, ధ్వజస్తంభం, మారేడు వృక్షం వంటి ప్రదేశాల్లో తొలుత నూనె దీపాలతో సిద్ధం చేసి అలంకరించారు. ఆలయ ఉత్సవ అధికారి అల్లు వెంకట దుర్గా భవాని, ఆలయ ఇన్‌ఛార్జ్ అధికారి వెంకట సూర్య నారాయణల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. పూజల్లో రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, పలువురు కౌన్సిలర్‌లు, పట్టణ ప్రముఖులు, ఆలయ పండితులు, సిబ్బంది, దీపారాధన, నిత్యాన్నదాన ట్రస్ట్ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీసులు భద్రత చర్యలు సేవలను అందించారు. కార్తీకమాసం ముగింపును పురస్క రించుకుని ఆలయంలో దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం అన్న దానం చేపట్టారు.

దీపాలను వెలిగిస్తున్న దవులూరి దొరబాబు

దీపాలను వెలిగిస్తున్న భక్తులు

వికలాంగుల అభ్యున్నతికి సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పుల్లయ్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

వికలాంగుల అభ్యున్నతికి దాతలు సహకరించాలని ఎంఇఒ పి.పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక భవిత కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులకు ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తుందని, అదేవిధంగా దాతలు కూడా ముందుకొచ్చి సహకరించాలని అన్నారు. భవిత సెంటర్ అందిస్తున్న సేవలను వికలాంగులు ఉపయోగించుకోవాలన్నారు. కాకినాడ సిపోర్ట్స్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ మురళీధర్ మాట్లాడుతూ సామర్లకోట భవిత కేంద్రానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. వికలాంగ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్.ప్రసాద్, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, జడ్‌పి పాఠశాల హెచ్ఎం యు.మీనామాధురి, ప్రసూన, గోవిందరాజులు, శ్రీనివాస్, కరీముల్లా, భవిత కేంద్రం ఉపాధ్యాయులు ప్రసాద్, నాగేశ్వరి, అనిత, పద్మావతి పాల్గొన్నారు.

ఆంధ్ర భాషోద్ధారకుడు సిపి బ్రౌన్

సిపి బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడబాల

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికి తీసి ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించి భాషకు ఓ వ్యాకరణం, నిఘంటువు ఏర్పడడానికి కృషి చేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్ అని వాకర్స్ జిల్లా కౌన్సిలర్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు. బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమతి శతకం, పల్నాటి యుద్ధం వంటి చారిత్రక కావ్యాలను ప్రచురించారని అన్నారు. పేద విద్యార్థుల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించారని, అదేవిధంగా వారికి భోజన వసతి కూడా కల్పించిన ధర్మదాత బ్రౌన్ అని అన్నారు. వేమన శతకం కూడా ప్రచురించిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12న కాలం చేశారని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, సత్యనారాయణ పాల్గొన్నారు.

చలికాలంలో అప్రమత్తత అవసరం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చలికాలంలో ఉష్ణోగ్రతలో మార్పుల కారణంగా అనారోగ్య సమ స్యలు తలెత్తె అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. రమణయ్యపేట ఎన్‌టిఆర్ నగర్లో వరలక్ష్మి సౌజన్యంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలంలో ఆస్తమా సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కాలంలో పచ్చదనాన్ని ఇచ్చే ఉన్ని దుస్తులు ధరించాలని అన్నారు. చలిలో తిరగరాదని, రాత్రివేళ తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా వేసవికాలంలో పాదరక్షలు, వర్షాకాలంలో గొడుగులు, శీతాకాలంలో దుప్పట్లు సమకూరుస్తున్న నారాయణ సేవ అధ్యక్షురాలైన వరలక్ష్మి సేవా తత్పరత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, సూర్య, ఉష ,రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రశంసాపత్రాలను అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్.ఎస్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రధాన అధికారి కె.అశోక్ కుమార్, లైబ్రేరియన్ కె.వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగా ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు

సమావేశంలో మాట్లాడుతున్న ఇఆర్ఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా కొత్తగా ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు వచ్చాయని ఇఆర్ఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, మరణించిన వారికి సంబంధించి 1343 దరఖాస్తులు, మార్పులు, సవరణలకు సంబంధించి 757 దరఖాస్తులు వచ్చాయన్నారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, క్లైమ్‌లు, దిద్దుబాట్లకు సంబంధించిన దరఖాస్తుల జాబితా, క్లైమ్‌లు ఆన్‌లైన్ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎఇఆర్‌ఒలు, సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలోజడ్‌పిటిసి గవరసాన సూరిబాబు(వైసిపి), టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు అందరికీ అందాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆరోగ్య సేవలు అందక చాలామంది అనారోగ్యంతో రాజీ పడాల్సి వస్తుందని అలా కాకుండా వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా, ఆర్థికంగా ఆరోగ్య సంరక్షణ అందించడంలో నెలకున్న అసమానతలను తొలగించడమే లక్ష్యంగా 2017 డిసెంబర్ 12న ప్రతి ఏటా ప్రపంచ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సేవలను ఆస్వాదించ గలిగితేనే ప్రపంచ జీవించడానికి ఆరోగ్యవంతమైన ప్రదేశం అవుతుందని అన్నారు. వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండే ప్రపంచాన్ని మనమంతా సష్టించగలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, రాజా పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో నూతన పాలన

సమావేశంలో మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి - కరప

రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నూతన పరిపాలనకు సిఎం జగన్ శ్రీకారం చుట్టారని జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మీ సత్తిబాబు అన్నారు. మంగళవారం గురజానపల్లి గ్రామ సచివాలయం వద్ద ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఇఒపిఆర్‌డి ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శి ఎస్‌కె.నాగేంద్ర కుమార్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతా ఈశ్వరరావు, సర్పంచ్ అనుసూరి శ్రీనివాసరావు, పబ్బినీడి పాపారావు, జొన్నలగడ్డ కృష్ణమూర్తి, పబ్బినీడి వీరబాబు, తదతరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, బోడపాటివారిపాలెం గ్రామానికి చెందిన అడ్డాల దుర్గబాబు, తండ్రి: అడ్డాల రామారావు పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **N4176627,** ది. 29-11-2023వ తేదీన బోడపాటివారిపాలెం నుండి పి.గన్నవరం సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్డాల దుర్గబాబు
తండ్రి: అడ్డాల రామారావు
బోడపాటివారిపాలెం, పి.గన్నవరం మండలం
సెల్: 6300810658

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 149/2020 in O.S. 57/2006

Between :
1) Mummidi Satyanarayana
2) Gurrala Nagendra Prasad
...Decree Holders
and
1) Nidadavolu Sambaraju (Died)
2) Nidadavolu Venkata Raju, S/o. (Late) Sambaraju, Chintavari Street, Perrajupeta, Kakinada.
3) Nidadavolu Suryanarayana Raju, S/o. (Late) Sambaraju, Green Gardens, Marripalem, Visakhapatnam.
4) Nidadavolu Rajasekhar, S/o. (Late) Sambaraju, Chintavari Street, Perrajupeta, Kakinada.
...Judgement Debtors

పై నెంబరు డిక్రీ అమలు దావాలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకోనియండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు ది. 24-01-2024వ తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల ఏమీ లేవని మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ, ది.11-12-2023
ప్రతాప్ నగర్, కాకినాడ. సెల్: 9849170270

బహిరంగ ప్రకటన

యిందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా, **నాళం లక్ష్మణరావు,** S/o. అప్పారావు, సీతానగరం, తూ॥గో॥జిల్లా అను నేను ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఖాళీ నివేశన స్థలాన్ని దాని ఓనర్ అయిన శ్రీ కనుమూరి లోకేష్ గుప్తా, S/o. గంగరాజు గారి, ద్వారా కొనుగోలు చేయుటకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. జనరల్ ప్రజానీకం ఎవరికీ ఏవిధమైన టైటిల్, క్లెయిమ్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా యున్నచో సరైన పత్రములు/ఆధారములతో క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 5 రోజులు లోపున తెలియజేయగలరు. అట్లు కాని టైటిల్, క్లెయిమ్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా స్వీకరింపబడవు మరియు ఈ క్రయంకు చెల్లవు.

క్రియాస్తి షెడ్యూల్: తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, సీతానగరం సబు రి.లో చేరిన రఘుదేవపురం గ్రామం తాలూకు R.S. No. 2/2A, 2/3A, 3/1A పూరా య. 4-80 ట్లలో తూర్పువైపు 124.5 చ॥గ॥లు ఖాళీ స్థలంకు హద్దులు, కొలతలు. **తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 42అ, **దక్షిణం:** కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగతా స్థలం - 27 అ. **పడమర:** కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగిలిన స్థలం - 41అ. **ఉత్తరం:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 27అ.

సదరు హద్దుల మధ్యస్థమయిన 124.5 చ॥గ॥లు ఖాళీ స్థలం, ఈజుమెంటు, వగైరా హక్కులతో సర్వం సహా.

ఇట్లు: నాళం లక్ష్మణరావు
S/o. అప్పారావు, వేలంపేట
సీతానగరం - 533287
సెల్: 9490646441

వేలం ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 17/2019
O.S. 172/2018

DHr/వాది: బెజవాడ గోపాలరావు
JDr/ ప్రతివాది: శ్రీమతి యర్రగొల్ల అంజమ్మ

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr/ ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 19-12-2023వ సం॥ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** వేలం వేయుదురు. కాబట్టి ఆసక్తి వున్నవారు వేలంలో పాల్గొనవచ్చును.

వేలపు షెడ్యూలు: తూ॥గో॥జిల్లా, అనంతపల్లి సబు రిజిస్ట్రీలో చేరిన దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామ రెవెన్యూలో చేరిన JDr తాలూకు ఆర్.ఎస్. నెం. 242/2లో పూరా య. 7-27 ట్లలో పడమర వైపు య. 3-00 ట్లు జిరాయితీ భూమికి హద్దులు.
తూర్పు: యర్రగొల్ల పిచ్చయ్య భూమి.
దక్షిణం: ముమ్మడి వరలక్ష్మి వగైరా భూమి.
పడమర: బెజవాడ అనంతలక్ష్మి భూమి.
ఉత్తరం: ముమ్మడి ధర్మరాజు వగైరాల భూమి.

యీ హద్దుల మధ్య య. 3-00 ట్లు భూమి యావత్తు యీజుమెంటు హక్కులతో సహా వేలం వేయబడును.

DHr వాల్యూ: రూ. 3,00,000/-
అమీనా వాల్యూ: రూ. 6,00,000/-
వేలం తేదీ: 19-12-2023

ఎన్.బి.క్రాంతిధర్
అడ్వకేట్, కొవ్వూరు
కొవ్వూరు 09-12-23
సెల్: 9573734969